క్లుప్తంగా

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

మందస: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంస్థ క్యాలెండర్లు, డైరీలను గురువారం ఆవిష్కరించారు. పాత్తంగి–సిరిపురం, మందస, జీఆర్పురం, కొత్తపల్లి, సొండిపూడి, అంబుగాం హైస్కూళ్లలో ఆయా ప్రధానోపాధ్యాయులు వీటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు గవ్వ భీమారావు, గవర ఉమారాజ్, ఎన్.తారకేశ్వరరావు, జె.రవికుమార్, ఎస్.ఎర్రం నాయుడు, గణేశ్వరరావు, బి.సాల్మన్‌రాజు, సీతమ్మ, వి.వి.వరప్రసాద్, కర్రి పాపారావు, ఎన్.కరుణాకర్, జి.రాజేశ్, బి.తిరుపతిరావు, సింహాచలపతి, సుశాంత్‌కుమార్‌రౌళో, పీటీజీ గైర్వాణి, వైకుంఠరావు, కె.చిరంజీవి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు



రైతులతో మాట్లాడుతున్న ఏడీ జగన్మోహనరావు

ఇచ్ఛాపురం రూరల్: రైతులు దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని సోంపేట వ్యవసాయశాఖ ఏడీ జగన్మోహనరావు అన్నారు. శుక్రవారం తులసిగాం, ఈదుపురం, బెల్లుపడ, లొద్దపుట్టి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి స్థానిక రైతులతో మాట్లాడారు. తేమశాతం, జీపీఎస్ నేవిగేషన్‌పై అవగాహన కల్పించారు. ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లో ఉన్న మిల్లులకు రైతు భరోసా కేంద్రాలను అనుసంధానం చేశామని చెప్పారు. సాధారణ రకం క్వింటాల్ రూ.2183, గ్రేడ్–ఏ రకం రూ.2203గా నిర్ణయించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు, నాలుగైదు రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమవుతుందన్నారు.

30న బడ్జెట్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం ఈ నెల 30న ఉదయం 11 గంటలకు మున్సిపల్ సర్వసభ్య సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు, కౌన్సిల్ ఆమోదం కోసం నిర్వహిస్తున్న ఈ సమావేశానికి గౌరవ సభ్యులంతా హాజరుకావాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో తాగునీటి అవసరాల కోసం బోరు బావి నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, పార్టీ నాయకులు జుత్తు గోపి, కింతల భీమా, దొండపాటి శ్రీను, చంద్రరావు, లక్ష్మినారాయణ, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని పల్లిసారధి నుంచి గరుడబద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు జరుగుతున్న గ్రావెల్ రోడ్డు పనులను గురువారం ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, మండల ప్రత్యేకాహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్, మంత్రి సీదిరి అప్పలరాజు కృషితో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గిరిజ, పార్టీ నాయకులు గూడ ఈశ్వరరావు, కె.వాసు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ/మందస: పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో కోత విధిస్తున్నట్లు పలాస డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ పలాస సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, పలాస, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం వినియోగదారులు గమనించాలని కోరారు.

150 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్



కంచిలి: కొనక గ్రామం వద్ద 150 లీటర్ల నాటుసారాతో బురదపాడుకు చెందిన గేదెల మోహనరావును కంచిలి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఒడిశా రాష్ట్ర సరిహద్దు గొంగాపూర్ నుంచి రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొన్నారు. ఎస్ఐ ఎస్.బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోరాహోరీగా..!

గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం.. ఆంధ్రా క్రీడాపోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని క్రీడాప్రతిభను ప్రదర్శిస్తున్నారు. పోటీలను అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పర్యవేక్షిస్తున్నారు. అంతకుముందు పలుచోట్ల క్రీడాపోటీలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: కబడ్డీ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు



కాశీబుగ్గ: చినబాడం హైస్కూల్‌లో తలపడుతున్న ఖోఖో జట్లు



కంచిలి: మఠంసరియాపల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



పలాస: బొడ్డపాడులో క్రీడాకారులతో అధికారులు, ప్రజాప్రతినిధులు



కవిటి: లండారపుట్టుగలో క్రీడాకారులతో పరిచయం చేసుకుంటున్న మండల కన్వీనర్ కె.ప్రకాష్



కోటబొమ్మాళి: స్థానిక హైస్కూల్లో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ పిట్ట శశిరేఖ, మామయ్యరెడ్డి



మందస: హరిపురంలో బ్యాడ్మింటన్ ఆడుతున్న ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు



కంచిలి: జిల్లుంద గ్రామంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

ఉపాధి పనులతో వలసల నివారణ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఉపాధి హామీ పథకం పనులతో గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలకు అడ్డుకట్ట పడతాయని సర్పంచ్ గూడ గిరిజ, పార్టీ నాయకులు గూడ ఈశ్వరరావు అన్నారు. గరుడబద్రలో గురువారం ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకొని మర్రిపాడు వెంకయ్య చెరువు గోర్జి నుంచి కోనేరు వరకు రోడ్డు అభివృద్ధి పనులతో పరిసర గ్రామాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం.పార్వతి, ఆర్.పాపారావు, సిమ్మయ్య, కె.వాసుదేవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.జగన్నాథ మణి పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం



పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: పేదరికం నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని బీజేపీ జిల్లా నాయకుడు కొర్రాయి బాలకృష్ణ, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వజ్రపుకొత్తూరు, ఉండ్రికుడియా గ్రామాల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సంక్షేమ పథకాల క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ తిరుమలరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కె.వి ఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి



వై.వి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: మండలంలోని వంశధార కాలువలో పూడిక తీత పనులతో పాటు పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసేందుకు సహకరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం మూలపేట పర్యటనకు వెళ్తున్న రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు రోణంకి మల్లయ్య, నేతింటి సింహాచలం, సింగిపురం వినోద్, పేడాడ వెంకటరావు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న చైర్మన్

సోంపేట: విశాఖపట్నంలో ఇటీవల జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సంస్కారభారతి కళాశాలకు చెందిన డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు సత్తాచాటారు. జుత్తు శ్రావణి, పండి సత్య, బెందాళం వర్షిణిలు టీసీఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారు. వీరిని కళాశాల చైర్మన్ ఎన్ని దేవరాజు, ఏఓ పాపారావు, అధ్యాపకులు గురువారం అభినందించారు.

చెత్త సేకరణ డ్రమ్ముల ఏర్పాటు



చెత్తసేకరణ డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్న సంతోష్‌కుమార్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్న నేపథ్యంలో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ సొంత నిధులతో చెత్త సేకరణ డ్రమ్ములు కొనుగోలు చేసి 20వ వార్డు శివాజీనగర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేశారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను పారబోయకుండా డబ్బాల్లో మాత్రమే వేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, సంఘ ప్రతినిధులు

కోటబొమ్మాళి: మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ, ఎంఈఓ–1 ఎస్.అప్పలరాజు, యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసుదేవరావు, జి.నారాయణరావు, మండల ప్రతినిధులు గోవిందరావు, మన్మధ, కమలాబాయ్ పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి



ఇళ్ల పట్టాలు చూపిస్తున్న కాలనీ లబ్ధిదారులు

కంచిలి: మండల కేంద్రం కంచిలిలోని అబ్దుల్ కలాం కాలనీలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ 130 ఇళ్లు నిర్మాణంలో ఉండగా, పూర్తయిన వాటికైనా విద్యుత్ సౌకర్యం కల్పించమని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూరిశెట్టి రామలక్ష్మి, సిరిపురం జగన్నాయకులు, లండ దాలమ్మ, గుడియా జానకి గుడియా మాణిక్యం తదితరులు కోరుతున్నారు.

పారదర్శకంగా ధాన్యంకొనుగోలు



ఆర్‌బీకేలను పరిశీలిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు

పలాస: రైతు భరోసా కేంద్రాల వద్ద సిబ్బంది ధాన్యం తూకంలో ఎటువంటి అవకతవకలకు చోటులేకుండా కొను గోలు చేయాలని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు సూచించారు. అల్లుకోల, లొద్దబద్ర ఆర్‌బీకేలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తేమ శాతం ఎక్కువ ఉందని కొనుగోలు చేయడం లేదని చెప్పగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకుడు ఉంగ సాయికృష్ణ, సీఈఓ శ్రీనివాసరావు, విజయ్, మారుతి శ్రీనివాస్, ఎస్.ఇందు పాల్గొన్నారు.

లింగ వివక్షపై పోరు

టెక్కలి: సమాజంలో లింగ వివక్షతపై పోరాటం చేస్తామంటూ టెక్కలిలో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రతిజ్ఞ చేశారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం చేరీవీధి ప్రాంతంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఏరియా కోఆర్డినేటర్ శ్రీరాములు, ఏపీఎం నారాయణరావు, సిబ్బంది కె.పద్మజ, వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన మూడు దశాబ్దాల కల

- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన చినవంక గ్రామస్తులు



మంత్రి అప్పలరాజుకు ధన్యవాదాలు తెలుపుతున్న చినవంక సచివాలయ పెద్దలు, నాయకులు



ముమ్మరంగా జరుగుతున్న బీటీ రోడ్డు పనులు

కాశీబుగ్గ: రాష్ట్ర పశుసంవర్ధక. పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు వజ్రపుకొత్తూరు మండలం చినవంక సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలు గురువారం ధన్యవాదాలు తెలియజేశారు. 1994లో దివంగత ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం చొరవతో మట్టి రోడ్డు వేయించారు. తర్వాత అధ్వానంగా మారినా పాలకులు పట్టించుకోలేదు. 29 ఏళ్ల అనంతరం మంత్రి అప్పలరాజు చొరవతో బీటీ రోడ్డు మంజూరైంది. రూ.98 లక్షలతో నగరంపల్లి నుంచి గుల్లలపాడు మీదుగా శారదాపురం వద్ద వజ్రపుకొత్తూరు రోడ్డుకు ఈ రహదారి లింకు కానుంది. ఈ రోడ్డు వల్ల దాదాపు రెండున్నర కిలోమీటర్లు దూరం ప్రయాణం తగ్గుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చినవంక సచివాలయ కన్వీనర్ బగాతి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ దువ్వాడ శంకరరావు, పంచాయతీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సైన కేశవరావు, పీఏసీఎస్ డైరెక్టర్ బగాతి హరికృష్ణ, నాయకులు దువ్వాడ విష్ణు, బగాతి కామేశ్వరరావు, గణేశ్వరరావు, బూత్ కన్వీనర్ సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, దువ్వాడ సతీష్‌కుమార్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీ చైర్‌పర్సన్ పుట్టిన రోజు వేడుకలు



పిరియా విజయకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, అధికారులు

కవిటి/కంచిలి/ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బల్లిపుట్టుగలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ నివాసంలో గురువారం శ్రీకాకుళం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జెడ్పీ కార్యాలయం సిబ్బంది పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కవిటి మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, దేవరాజ్ సాహూ, వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, పార్టీ నేతలు కొల్లి ఈశ్వరరావు, డొక్కరి బలరాం, డొక్కరి నారాయణ, లింగం కేశవరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, మండల పార్టీ కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ కల్చరల్ వింగ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ తిప్పన ధనుంజయరెడ్డి, పలువురు వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, సోషల్‌మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

కాశీబుగ్గ: పలాస స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయం వద్ద శుక్రవారం ఐదు ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు పలాస ఎస్ఈబీ సీఐ కోట కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ద్విచక్ర వాహనాలతో పాటు సైకిల్ ఉందని పేర్కొన్నారు. ఆధార్‌కార్డు, వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చన్నారు.

ఆధ్యాత్మికత అలవరుచుకోవాలి

కాశీబుగ్గ:



క్యాలెండర్ ఆవిష్కరణలో గురు దత్తాశ్రమ పీఠాధిపతి సాయిసుందర మహారాజ్

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత కలిగి ఉండాలని గురు దత్తాశ్రమ పీఠాధిపతి సాయిసుందర మహారాజ్ అన్నారు. స్థానిక షిరిడీ సాయిబాబా ధ్యానమందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెండి పీఠం, వెంకయ్యస్వామి మకర తోరణం, అవధూతల నిలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక శాంతి లభిస్తుందన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి జి.జయశంకరరెడ్డి, పెంట కృష్ణానందస్వామి, పుట్టా లోకేశ్వరరావు, మేనేజర్ ఎ.సాంబమూర్తి, గేదెల శ్రీనివాసరావు, సదాశివుని హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుణ్యవతి

కోటబొమ్మాళి: తనకు మార్కెట్‌కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన సీఎం జగన్‌మోహనరెడ్డికి రుణపడి ఉంటానని, రైతుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుగ్గు పుణ్యవతి అన్నారు. గురువారం కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెటింగ్‌శాఖ సెక్రటరీ వి.ప్రసాదరాజు, వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, కమిటీ కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో రూ.9.5 కోట్ల మార్కెటింగ్ శాఖ నిధులతో త్వరలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్‌శాఖ, చెక్‌పోస్టుల ద్వారా వస్తున్న ఆదాయంతో నియోజకవర్గంలోని రైతులకు మేలు జరిగేలా పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, కమిటీ డైరెక్టర్లు మోడి భాస్కరరెడ్డి, మెండ నర్సింహారావు, మెట్ట శాంతారావు, కోల్ల లక్ష్మి, కురమాన నాగరత్నం, కొల్లి మణెమ్మ, కణితి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడిగా చాట్ల



చాట్ల తులసీదాస్ రెడ్డిని సన్మానిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడిగా చాట్ల తులసీదాస్ రెడ్డిని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోంపేట పట్టణంలోని శ్రీనివాస విద్యానిలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇచ్ఛాపురం స్వర్ణభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ చాట్ల తులసీదాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణ (కంచిలి), కార్యదర్శిగా కె.రామారావు, కోశాధికారిగా బాలు పట్నాయక్, సంయుక్త కార్యదర్శిగా దిలీప్‌ను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తులసీదాస్ రెడ్డి పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సభ్యులు సన్మానం చేశారు.